# మానసి గాయాలు

సులోచన

సుబ్బారావు సరోజినిని ప్రేమించి పెళ్లి చేసుకోలేదు గాబట్టి, నిన్నుతప్ప మరే స్త్రీనీ అనుభవించనని ఆమెకి వాగ్దానం చేయలేదు గాబట్టి సుబ్బారావు వ్యభిచారం చేస్తున్నాడు. అది తప్పని అతను అనుకోడం లేదు. ఇంకా ఇతను వ్యభిచారం చేయడానికి అవకాశం ఏమిటంటే చేతినిండా డబ్బువున్నది. ఎంతమంది స్త్రీలనైనా అనుభవించగల కోర్కె బలంగావున్నది.

కొంతమందిపురుషులు తాము పరస్త్రీల సాంగత్యానికి మరిగికూడా అది తమ భార్యలకు తెలీనీ గూడదని, అలా తెలిస్తే గోలచేస్తారనీ భయంచేత చాటుగా రాత్రులు అక్కడకనీ, ఇక్కడకనీ వంకలు పెట్టి వెళుతూండటం, భార్యలను మెచ్చుకొంటూండటం, కల్లిబొల్లి కబుర్లుచెప్పడం, ఏదోఒకాటి చేస్తారు. అది కేవలం దాస్యం అంటాడు సుబ్బారావు. పురుషుల దౌర్బల్యం స్త్రీలకు అలుసు యివ్వడంతప్ప మరొకటి కాదంటాడు.

మనం పురుషులం. మనకి సర్వహక్కులున్నవి. ఏదిచేసినా చెల్లాలి. పరస్త్రీలను అనుభవించొచ్చు. ఆనందం పొందొచ్చు, దాంట్లో తప్పలేదు. కాని, మనభార్యలు అవినీతులు కాకుండా మాచుకోవటమే మన కర్తవ్యం. ఈ అభిప్రాయం చాలామందిదగ్గర వెలిబుచ్చి వరించాడు సుబ్బారావు. అయితే వాళ్ళెవరూ ఈ అభిప్రాయం తప్పనక పోవడంతో ఉత్తరోత్తరా దానికి బలం చేకూర్చుకున్నాడు.

సుబ్బారావు సరోజినిని కార్యమయి తరువాత సంవత్సరం వరకూ బాగా ప్రేమించ గలిగాడు. కాదు కామించ గలిగాడు. ఆపైన అతనికి ఆమె అసహ్యమేసింది. రోజూ ఆ పెదవుల్నే, ఆ చెక్కిళ్ళనే ఆ కంఠాన్నే ముద్దుపెట్టుకోవటం వెగటనిపించింది. పరస్త్రీల మీదకుపోయింది మనసు.

స్త్రీలమీద సుబ్బారావుకున్న అభిప్రాయమేమిటంటే, స్థూలంగా స్త్రీని భగవంతుడు సృష్టించింది కేవలం పురుషుడు దగ్గర పడుకోటానికీ ఆ తరువాత పిల్లల్ని పెంచడం, అన్నం వండడం. కాఫీలు, ఫలహారాలు తయారుచేయడం, భర్తని అంటిపెట్టుకొని వుండటం. ఈ అభిప్రాయం కేవలం తనభార్యకే సృష్టించుకొన్నాడు ఆమె పరపురుషుల మనస్సుల్లో పడకుండా వుండటమే అతనికి కావాల్సింది. పరస్త్రీలు మాత్రం తనకు కావాలి ?

సరోజినికి సుబ్బారావు నుండి ఈ అభిప్రాయాన్ని గ్రహించటానికి ఎన్నో రోజులుపట్టలేదు. ఆమెకూడా చదువుకొన్నది గనుక లోకం - నీతి - న్యాయం సంగతి తెలుసు గనుక, ఒక రోజు రాత్రి అడిగింది.

"మీరు మీ అభిప్రాయాన్ని మార్చుకోవటం ఎంతైనా మంచిది. చదువుకున్నవారు గనుక చెబుతున్నాను. అది అవినీతి, దేశానికంతో అప్రదిష్ట."

సుబ్బారావు పదినిముషాలుపాటు హాయిగా నవ్వి, 'నువ్వా నాకు అవినీతి సంగతిన్నూ, దేశం సంగతిన్నూ చెప్పేది. నేను పురుషుణ్ని నాకు అడ్డేమిటి ?" అన్నాడు.

భలే కోపం వేసింది సరోజినికి. ఏమంటుంది భర్త అలాంటి తుక్కు రకపు ఆలోచనలు కలిగి వుంటే ?

సుబ్బారావు ఇటువంటివాడని ఆమెకు ఇదివరకు తెలిసివుంటే పెళ్ళిచేసుకొని వుండేదికాదు. మంచివాడని అందంగా వున్నాడని ఆస్తి కలవా

డని పెళ్ళిచేశారు గొప్పగా కట్నంయిచ్చి. ఇప్పుడు సరోజిని విచారిస్తున్నది.

సుబ్బారావుకు ఆవూళ్ళో ముఖ్యంగా ముగ్గురు ప్రియురాళ్ళున్నారు. లక్ష్మి, నీలవేణి, నాగమణి. ఈ ముగ్గుర్నీ తప్పించుకొని వాళ్ళ బిగి కౌగిళ్ళలోంచి అనురాగాల్లోంచి. కృత్రిమ ప్రేమల్లోంచి బయటపడే తాహతు అతనికి లేక పోతూవుంది.

సరోజిని అలాగే కొన్నినెలలుగా చూసింది సుబ్బారావు ప్రవర్తనని. ఆమెకి రోజురోజుకీ వచ్చుక పోవడమే కాకుండా, తెగింపు, అసహ్యత, అసూయ, ధీమా జనిస్తున్నవి. ఏ అర్ధరాత్రో వస్తాడు. నిద్రపోతాడు. అంతే సరోజిని జ్ఞాపకం రాదు. పగలు అన్నానికి తప్ప యింటికి రాడు పూటకూళ్ళ యిల్లులాగ.

ఆమే స్త్రీ, సహజంగా జనించే కోర్కెలు ఆమెకూ జనిస్తాయి. అవి తీర్చుకోటానికి పురుషుడు అవసరం. అంచాత పెళ్ళిఅనే బంధంతో పురుషుణ్ణి కడతారు. అతడు ఆమెను సంతోషపెట్టాలి. అప్పుడు వాళ్లిద్దరూ అన్యోన్య దంపతులౌతారు. నిజజీవితాన్ని చవిచూస్తారు. సజీవ స్వప్నాలు కంటారు. అప్పుడు ఆమె జన్మ. అతనిజన్మ సార్ధక మవుతుంది. పవిత్ర మవుతుంది. దీనికి సరోజినీ సుబ్బారావుల దాంపత్యం ఎంతో దూరం.

సుబ్బారావు స్వేచ్ఛాజీవి. స్వార్థ పరుడు. తాను గొప్పగా, సంతోషంగా వుండటాన్నే వాంఛిస్తాడు, భార్యసంగతి ఆలోచించడు, ఆమె క్షేమాన్ని ఆకాంక్షించడు. ఎప్పుడన్నా ఆమెను ప్రేమగా. గొప్పగాచూస్తే అగదిలోనే, తనపని అయిపోయిందాకానే. అటువంటిసుబ్బారావుతో ఎలా ఆమె అంటిపెట్టుకొని వుండటం? కోర్కెల్ని ఎన్నాళ్లు చంపుకొంటుంది? పతివ్రతల కథలు చదివి ఆ సాహిత్యాన్ని ఎన్నాళ్లు జీర్ణించుకో గలుగుతుంది! బుద్ధీ, జ్ఞానం, సంస్కృతీ, నీతి అతని కుండాలిగానీ, తాను డబ్బుఆనే తెరచుట్టుకొని ఎంతమంది స్త్రీలను మోసం చేస్తున్నాడు, అనుభవిస్తున్నాడు, తనదప్పి తీర్చుకొంటున్నాడు. అలాగే అకాంక్ష తనభార్యకు ఎందుకు వుండగూడదు అనే ఆలోచన వుండొద్దూ!

సరోజిని అడిగింది భర్తను తెగించి :

'ఇకనుంచీ మీ లీలాపోతే సాగదు. నాకిష్టం లేదు మీరీ పనిచెయ్యడం.'

'నీయిష్టంతో నాకేంపని. నాసుఖంనాది.'

సరోజినికి కోపం వేసింది. 'నేనుగూడా నా సుఖం నాదని ఏపనైనా చేయొచ్చా'.

'అదికూడా నాయిష్టమే'.

ఇంక సరోజిని ఏమంటుంది. తాను సుఖం పొందొచ్చు- భార్య పొందరాదు, తనభర్త సిద్ధాంతం పూర్తి అసహ్యాన్ని రేకెత్తించింది.

ఇటువంటి పురుషులకు సంఘంలో గౌరవం వుంటుంది. అంచాతే వాళ్లు ఏదైనా చేయడానికి వెనుదీయడంలేదు. సరోజినిలాంటి స్త్రీలు ఆ అవస్థలో నానాబాధలు పడుతూన్న స్త్రీలు, భర్తలచేత హింసింపబడుతున్న స్త్రీలు ఎంతోమంది వున్నారు. ఈ దేశంలో వాళ్ళని భర్తలు ప్రేమించరు. వేరు పురుగులుగా, అసహ్యంగా చూస్తారు. కాని. భార్యలు తమని ప్రేమించాలని శాసిస్తారు. అదే సంఘం తలపోత.

సరోజిని పరపురుషుని సాంగత్యం కోరింది; లభించింది. వెంకటేశ్వర్లు సరోజినిని ప్రేమగా చూస్తున్నాడు. కాని చాటు వ్యవహారం అయిపోయింది. అతని కింకా పెళ్లికాలేదు. సరోజిని అనుకోని, కలలోగూడా ఎరుగని స్వర్గ సౌఖ్యాన్ని చూపిస్తున్నాడు. అతన్ని ప్రేమిస్తున్నది. ప్రేమించ గలుగుతున్నది.

సరోజిని అపని చేయడానికి కారణం కేవలం భర్తకి ఈ విధంగానైనా సిగ్గుతెప్పించాలనే. అప్పటికైనా తెలుసుకో గలుగుతాడనే. ఇది సుబ్బారావు గమనించలేదు. తన భార్య గొప్ప పతివ్రత అనుకొన్నాడు. తాను భార్యను అనుభవించి సంతోషపెట్టి ఎన్నిరోజు లయింది. తను స్త్రీ లేకపోతే ఒక్కరోజు బ్రతుకలేడే. అన్నం

తినలేడే, కాఫీ త్రాగలేడే. అటువంటప్పుడు తనభార్య ఏంగావాలి? ఇంకోడికోసం వెత కకుండా వుండగలుగుతుందా? ఈ ఆలోచన సుబ్బారావుకు ఎన్నడూ రాలేదు.

ఒకరోజు సుబ్బారావు స్త్రీలను గురించి ఉప న్యాసా లిస్తుంటే ఎవరో "నీ భార్యసంగతి చూడు!" అన్నాడు.

అంతటితో సుబ్బారావుకు తల తిరిగింది. చెమట్లు పోసినయి. పరుగెత్తుకుంటూ యింటికి వచ్చి అడిగాడు. అప్పుడు సరోజని అన్నది:

"మీరు వంశ గౌరవాన్ని, నీతిని మరిచి పశు వులలాగా సంచరిస్తుంటే, మీగురించి ఒకచెంపన బాధపడుతూ, ఏడుస్తూ దురదృష్టాన్ని, కర్మనీ నిందిస్తూ ఎన్నాళ్ళని కూచోనేది. మీరేమన్నా ఆ నీలవేణి కౌగిట్లో వుండటమూ, నేనిక్కడ ఒంటరి గానా. నాకుమట్టుకు మనుస్సులేదా. కోంకు లులేవా మీకు మాదిరిగా! మీరేమన్నా మగ వారైనంతమాత్రాన సర్వభోగాలిని అనుభవించ డము. నేనేమన్నా మిమ్మల్ని పూజిస్తూ పతివ్రత తల చరిత్రలు నెమరేస్తూ వుండడం. నేనీపని మద మెక్కికాదు చేస్తున్నది, మీకు జ్ఞానం తేప్పించాలనే. మీ క్షేమంకోరే, ఇలాగన్నా నన్ను ఒదిలిపెట్టకుండా వుంటారనే. అంతకు మించి వళ్ళు బలిసికాదు. మీతో చాలాసార్లు అని చూచాను. ఇవి తప్పు. అవి నీతి. మీలాటి వారికి తగ్గదికాదు అని ఎన్నోదఫాలు మొత్తుకు న్నాను. ఏంలాభం లేకపోయింది. పైగా మీరు ఎగతాళి చేశారు, నవ్వారు. ఇక నేనేం చేసేది!"

సుబ్బారావుకు భూమి నిజంగాతిరుగుతున్నట్లే కనిపించింది.

తాను మొగవాడు ఏదైనా చేయొచ్చు- ఆపని తనభార్య ఎందుకు చేయాలి? తనకెంత అప్ర దిష్ట? ఎంత నీచం? రేపు బజారున తల ఎత్తు కొని తిరగగలడా? తను ఇంతవరకూ తన వంశంలో ఏ స్త్రీ వ్యభిచారం చేయలేదు. ఇలా వుపన్యాసాలు యివ్వలేదు. ఎప్పుడూమగ వాడికి దడిసి వుండేది.

తాను పర స్త్రీలను అనుభవించుతాడు గాని తన భార్యను పరపురుషుడు అనుభవించ నీయడు, ఏభర్త అయినా. అలాగేసుబ్బారావు.

"ఛీ ఛీ నీముఖం...నా గౌరవాన్ని, పరువునీ నాశనం చేశావు. మంటగలిపావు. ఎలా తిరి గేది ముఖం ఎత్తుకొని" సుబ్బారావుకు కోపం ఆగటంలేదు.

సరోజని ఛడా ఛడా కొట్టాడు, తిట్టాడు రక్కాడు. తలకాయను గోడకేసి కొట్టాడు.

సరోజిని అగుద్దుల్నీ. తిట్లుల్నీ, రక్కటాల్నీ భరించింది.

"ఇకమీదట ఇల్లు కదలవద్దు తెలిసిందా. నీ రక్తం నాకళ్ళచూస్తాను జాగ్రత్త" అని హెచ్చ రించాడు సుబ్బారావు.

ఆనందవాణి

పోస్టుబాక్సు నెంబరు

# 1583

—మేనేజరు